విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, జూలై 2023

రైతు భరోసా కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రాయదుర్గం : రాయదుర్గం మండల పరిధిలోని ఆవులదట్ల, 74 ఉడేగోళం రైతు భరోసా కేంద్రం డాక్టర్లు వైయస్సార్ అగ్రీ టెస్టింగ్ ల్యాబ్ రాయదుర్గంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ తనిఖీ చేయడం జరిగినది. ఆవులదట్ల, 74ఉడేగోళం రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసి రైతులతో మాట్లాడడం జరిగింది. ఆమె మాట్లా డుతూ ప్రతి ఒక్క రైతు పీఎం కిసాన్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించు కోవాలని, అదేవిధంగా కౌలు రైతులను గుర్తించి వారికి పంట సాగుదారుని హక్కు పత్రం అందించాలని, దీని ద్వారా కౌలురైతుకు 13500/-మన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇస్తుందని, రైతుకు ఆసరాగా ఉంటుందని,వేరుశనగ విత్తనం కానీ అదేవిధంగా బ్యాంకులో రుణం పొందుటకు గాను ఈ పంట సాగుదారుని హక్కు పత్రం ఉపయోగపడు తుంది అని తెలియజేశారు. రైతులకు అవసరమైన ఎరువులను తప్పించి రైతులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. రైతులు విచక్షణా రహితంగా ఎరువులను వాడకుండా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఎరువులను పంటకు వేయాలని తెలియజేశారు మరియు ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఈక్రా బుకింగ్ ను మరి కొద్ది రోజుల్లో మొదలు పెడతామని తెలియజేస్తూ రైతు భరోసా కేంద్రం సిబ్బంది ప్రతి సర్వే నంబర్ను సందర్శించి ఈ పంట నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉంటూ తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు రైతు భరోసా కేంద్రంలోని రిజిస్టర్ లన్నిటిని తనిఖీ చేయడం జరిగింది అని తెలియజేస్తూ రైతులు చిరుధాన్యాల పంటల సాగును ప్రోత్సహించాలని సాగు చేసిన చిరు ధాన్యాలు ప్రభుత్వం మద్దతు ధరతో కొను గోలు చేస్తుందని తెలియజే శారు. సామాజిక తనిఖీ కొరకు ఉంచిన డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల భీమా కు సంబంధించిన రైతుల జాబితాను అదే విధంగా పిఎం కిసాన్ ఈ కేవైసీ చేయించుకొని రైతుల వివరాల జాబితాను తనిఖీ చేయడం జరిగినది. గ్రామ వాలంటీర్ల సహాయం తీసుకుని కేవైసీ ని 100% పూర్తి చేయాలని రైతు భరోసా కేంద్రం సిబ్బందిని ఆదేశించడం జరిగినది అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ రాయదుర్గంలో ఉన్న డాక్టర్ వైయస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ల తనిఖీ చేసి ఎప్పుడు వచ్చినా విత్తన నమూనాలను వెంటనే పరీక్ష చేసి పరీక్ష ఫలితాలను పంపించవలసిందిగా తెలియజేశారు. అదే విధంగా విత్తనం నాణ్యత శాతాన్ని కూడా పరీక్షించడం జరిగినది. సహాయ వ్యవసాయ సంచాలకులు యల్ లక్ష్మా నాయక్, మండల వ్యవసాయ అధికారి రాయదుర్గం కే.మహేంద్ర, రైతు భరోసా కేంద్రం సిబ్బంది రాజు, మేఘలాదేవి, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

ప్రతి రైతుకు ఎకరాకు పదివేలు సాగు సాయం ఇవ్వాలి

విశాలాంధ్ర - రాయదుర్గం : ప్రతి రైతుకు ఎకరాకు 10వేలు సాగుసాయం ఇవ్వాలి,ఏపి రైతు సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారు మారుతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గురు స్వామి మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎకరాకు పది వేలు సాగుసాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు,డాక్టర్ స్వామీనాథన్ సిఫార్సులు తక్షణం అమలు చేయాలన్నారు. రైతు కౌలు రైతుల పంటల రుణాలను రెండు లక్షల రూపాయలు వరుకు మాఫీ చేయాలన్నారు. రైతులకు ఉపయోగపడే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పరికరాలు 90% సబ్సిడీతో ఇవ్వాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. లేనిపక్షంలో రైతాంగ సమస్య పరిష్కారానికి కార్యక్రమంలో చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రైతు సంఘం మండల నాయకులు గురు స్వామి, నరసింహులు,తిప్పేస్వామి,దుర్గప్ప పాల్గొన్నారు.

వైద్య శాఖలో అమలవుతున్న కార్యక్రమాలపై శిక్షణ

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్‌కు వైద్య ఆరోగ్య శాఖలో అములు జరుగుతున్నా వివిధ వైద్య సేవలు వాటి అములు విధానం గూర్చి శిక్షణ కార్యక్రమం బుధ వారం సమావేశ భవనంలో నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ యూపీహెచ్ సి డాక్టర్స్ ఉదయం 9గం లనుండి 5గం వరకు సమయ పాలనా పాటించే విధంగా సిబ్బంది కూడా పాటించేలా చూడాలనిఆదేశించారు. వైద్య శాఖలో అములు జరుగుతున్న కార్యక్రమాలపై తగిన అవగాహన ఏర్పరుచు కోవాలని, ప్రభుత్వ ఆదేశాలు మేరకు అన్ని వైద్య సేవల యందు పురోగతి సాధించాలని కోరారు. ముఖ్యంగా గర్భస్థ ఆరోగ్య సేవలు,ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ కార్యక్రమం,ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ,బర్త్ ప్లానింగ్,జనన మరణ నమోదు, ఫ్యామిలి డాక్టర్ విధానం, మొదలగు కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ మనోజ్,డాక్టర్ మహేంద్రనాథ్, స్టాటిస్టికల్ అధికారి మారుతి ప్రసాద్ ,ప్రోగ్రాం మేనేజర్ కిషోర్,పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఈసీఈ విభాగాధిపతి

విశాలాంధ్ర - జెఎన్టియుఏ: జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగాధిపతి గా బుధవారం ఆచార్య డా. యస్. చంద్ర మోహన్ రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ నాపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి విశ్వవిద్యాలకీర్తిని ఇనుమడింప చేస్తానని అన్నారు. అనంతరం ఉపకులపతి, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ వి. సత్యనారాయణ , వైస్ ప్రిన్సిపల్ అరుణ్ కాంతి, బోధన, బోధన సిబ్బంది అభినందనలు తెలిపారు.

వంద మంది షికారి మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్రంలో పూర్తి అణగారిన వర్గాలలో షికారులు ఉన్నారని షికారులను ఏ ప్రభుత్వం పట్టించుకునే నాధుడు లేరని ఏపీ సంచార జాతుల మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరా దేవి అన్నారు. బుధవారం ఏపీ సంచార జాతుల మహిళా సంఘం కార్యాలయంలో వంద మంది మహిళా షికారులకు రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరా దేవి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఏపీ సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీని వాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్షల పుల్లయ్యప్ప పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ...షికారిలు కదు పేదరికంతో వారి నివాసాలు మురికినీరు నిల్వల మధ్య జీవించడం చాలా ధారునం అన్నారు.వీరి పిల్లలకు అమ్మవడి ఒక్కరికి కూడ జమకాలేక పోవడం అధికారుకు సిగ్గుచేటు అని విమర్శించారు. షికారీ కాలనీకు మౌళిక సౌకర్యాలు, హౌసింగ్ ద్వార ఇల్లు నిర్మాణం ప్రభుత్వమే చేపట్టాలనిడిమాండుచేశారు.జానకి,రత్న,రిజ్వాన,సుంకరగోవిందమ్మ, రాజమ్మ, శివమ్మ, నరసమ్మతదితరులు,షికారిమహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఎస్సీ కాలనీలో టీడీపీ కార్యకర్త కుల్లప్ప రామాంజనేయులు భార్య ఉలిగమ్మ గుండెపోటుతో బుధవారం మృతి చెందింది. విష యం తెలుసుకున్న గోవిందవాడ తెలుగుదేశం పార్టీ యువ నాయ కుడు సోమనాథ గౌడ్ రూ.5,000దహన సంస్కారానికి మృతురాలు కుటుంబానికి అందజేశారు. టీడీపీ నాయకులు సోమనాథ్ గౌడ, ఎస్‌జి వన్నూరు స్వామి, కట్టంబలి పెద్ద సుంకన్న, మహదేవ్, లోకేష్, నటరాజ్, యస్సి సెల్ నియోజక వర్గ అధ్యక్షుడు ఆనంద్, ముని స్వామి, ఆదెప్ప, గంగరాజు, యస్సి సోదరులు హాజరై ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.

పవన్ కళ్యాణ్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : వాలంటీర్లపై అసభ్య పదజాలం చేసిన పవన్ కళ్యాణ్ పై చర్యలు తీసుకోవాలని మండల వాలంటీర్లు బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం చేరుకొని మండలం తహసీల్దార్‌కి,సబ్ ఇన్స్పెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.ర్యాలీ నిర్వహించి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఏపీలో వాలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్‌వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబికింది. వివాదాస్పద వ్యాఖ్యలపై వాలంటీర్లు, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళలను కించపరుస్తూ మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాల్సిందే అని డి హీరేహాళ్ మండలం వాలంటీర్స్ తెలియజేశారు.వైకాపామండలకన్వీనర్ వన్నూరుస్వామి, సచ్చివాల య కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున, సింగాడి మంజు,వాలంటీర్లు పాల్గొన్నారు.

భూస్వాములు పెత్తందార్ల గుండెల్లో గుబులు పుట్టించిన పోరాట యోధుడు కామ్రేడ్ వెంగమ నాయుడు

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : భూ స్వాములు,పెత్తందార్ల నిరంకుశత్వం,ఫ్యాక్షనిజం, రౌడీయిజంపై అలుపెరగని పోరాటం చేసిన కామ్రేడ్ వెంగమ నాయుడు జీవితం భవిషత్ తరాల కమ్యునిస్టులకు ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆపార్టీ దివంగత నేత కామ్రేడ్ వెంగమ నాయుడు 26 వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆపార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శులు నారయణ స్వామి, మల్లికార్జున, కామ్రేడ్ వెంగమ నాయుడి తనయుడు ప్రముఖ న్యాయవాది అజయ్ కుమార్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ముందుగా కామ్రేడ్ వెంగమ నాయుడు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కామ్రేడ్ దివంగత నేత కామ్రేడ్ వెంగమ నాయుడు 20 ఏళ్ళ సుదీర్ఘ కాలం అనంతపురం జిల్లా సీపీఐ కార్యదర్శిగా పనిచేశారని గుర్తుకు తెచ్చారు. కామ్రేడ్ వెంగమ నాయుడు పేద ప్రజల పక్షాన భూ పోరాటానికి నాయకత్వం వహించిన గొప్ప నాయకుడన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేసిన ఆదర్శవంతమైన నాయకుడన్నారు. తాడిపత్రి, ఇతర ఫ్యాక్షన్ ప్రాంతాల్లో కమ్యునిస్టు పార్టీని భుజస్కందాపై వేసుకొని చివరి వరకు ఎర్ర జెండా సైనికులకు దిశానిర్దేశం చేసిన మహా నేత అన్నారు.కామ్రేడ్ వెంగమ నాయుడు 20ఏళ్ళు సీపీఐ జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేశాడన్నారు. భూములు పంచడమే కాకుండా భూ స్వాములు పెత్తందార్ల పై రాజీలేని పోరాటం నదిపాడన్నారు. తాను పుట్టిన చీమల వాగు పల్లిలో కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి వ్యవసాయ కార్మికులకు ఋణాలు ఇప్పించాడని కొనియాడారు.దానికి అనుగుణంగా ఆ ప్రాంతంలో చౌక ధరల డిపో ద్వారా నిత్యావసర సరుకులు పేద ప్రజలకు సరసమైన ధరలకు అందేలా చేశాడన్నారు. అదే సమయంలో ఉరవకొండ నియోజక వర్గ పరిధిలోని కౌకుంట్ల భూ స్వాములకు వ్యతిరేకంగా చేసిన పోరాటానికి నాయకత్వం వహించడం జరిగిందని ఆ ఫలితంగా దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆయా భూములు గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు పంచడం జరిగిందన్నారు. అంతేకాకుండా గుంతకల్లు స్పిన్నింగ్ మిలు కోసం ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఇలాంటి ధైర్య శాలిని ఎదుర్కోలేక భూస్వాములు, పెత్తందార్లు దొంగదెబ్బ తీయడంతో కామ్రేడ్ వెంగమ నాయుడు తనువు చాలించారని ఆవేదన వ్యక్తం చేశారు. కామ్రేడ్ వెంగమ నాయుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజల పక్షాన పోరాట యోధుడుగా రాణించాలని అప్పుడే అమర వీరులకు నిజమైన నివాళి అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామక్రిష్ణ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజినేయులు,ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, సంతోష్ కుమార్,నాయకులు బాంగారు బాష, ఏళ్లుట్ల నారాయణ స్వామి, గాదిలింగ, కృష్ణుడు, రమణయ్య, కృష్ణా నాయక్,ఎపి మహిళా సమాఖ్య జానకి, భాగ్యమ్మ, సీపీఐ అనుబంధ సంఘాల నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు ప్రక్కన ఉన్న వెంగమ నాయుడు కాలనీ ఆవరణంలో బుధవారం వెంగమ నాయుడు 26వ వర్ధంతిని సీపీఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. వెంగమ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తాడిపత్రి సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముందుండి పోరాడా అన్నారు. 1972 నుండి 1992వరకు జిల్లా కార్యదర్శిగా పని చేస్తూ ఎన్నో భూ పోరాటాలు చేసి భూమిలేని నిరుపేదలకు భూములు పంచడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తితో వెంగమ నాయుడు చేసిన నిరుపేదల అభ్యున్నతి కోసం చేసిన పోరాటాలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ఆయన చివరి శ్వాస వరకు సీపీఐ కోసం కృషి చేశారన్నారు. నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు ఓబిరెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ, సీపీఐ మండల నాయకులు వడ్డె రాముడు, సీపీఐ నాయకులు గరిడి శివన్న, బండారు రాఘవ పాల్గొన్నారు.

ఉరవకొండ : అనంతపురం జిల్లాలో సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు దివంగత కామ్రేడ్ పి.వెంగమనాయుడు పేదల పక్షపాతిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సీపీఐ ఉరవకొండ తాలూకా కార్యదర్శి జె. మల్లికార్జున పేర్కొన్నారు. వెంగమనాయుడు 26వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఉరవకొండ సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. వెంగమ నాయుడు యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉరవకొండ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శిసుల్తాన్,హనుమంతు, మహిళాసంఘంనాయకురాలువన్నూరమ్మ,పార్టీనాయకులు పాల్గొన్నారు.

యాడికి : (పెద్దవడుగూరు మండలం) మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న సీపీఐ కార్యాల యంలో మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులతో కలసి గంగమనాయుడు 26వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముందుండి పోరాడా అన్నారు.సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ, సీపీఐ నాయకులు లింగన్న, హుస్సేన్ పీరా,ముత్యాల రెడ్డి, ఓం నారాయణ, హరిబాబు, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

గుంతకల్లు : అనంతలో జరుగుతున్న భూస్వాముల అవినీతిని అరికట్టేందుకు వెంగమ నాయుడు కమ్యూనిస్టు పార్టీలో పోరాటయోధుడిగా నిలిచి ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలబడిన ఆయన్ను అనంత నడిబొడ్డులో దుండగల చేతిలో దారణ హత్యకు గురయ్యారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు అన్నారు. బుధవారం స్థానిక బీటి పక్కీరప్ప భవనం సీపీఐ కార్యాలయంలో వెంగమ నాయుడు 26వ వర్ధంతిని సీపీఐ ముఖ్యఅతిథి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్.ఎం.డి గౌస్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా బి.గోవిందు మాట్లాడుతూ...అనంత పోరాట యోధుడు వెంగమ నాయుడు అని అన్నారు. ఆయన 1950లో కమ్యూనిస్టు పార్టీలో చేరి 1972నుంచి 1992వరకు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాం న్నారు.సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్,రైతు సంఘం నియోజవర్గం కార్యదర్శి రామాంజనేయులు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, పుల్లయ్య,సీపీఐ నాయకులు మొరళిక్రిష్ణ, చిదాంబరం, నాగేంద్ర, నరసయ్య,గురుస్వామి,ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు నందు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: దివంగత సీపీఐ నాయకుడు వెంగమ నాయుడు ఆశయాల సాధన లక్ష్యంగా ఉద్యమాలు కొనసాగిస్తామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ అన్నారు. వెంగమ నాయుడు 26వ వర్ధంతి సందర్భంగా ముదిగల్లు రోడ్డులోని సీపీఐ ఆఫీసులోఆయన చిత్రపటానికి సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ స్పష్టమైన విధానంతో రాజీలేని పోరాట పటిమ కామ్రేడ్ వెంగమా నాయుడు అన్నారు. రూరల్ మండల కార్యదర్శి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి హనుమంతు, పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్,లక్ష్మీదేవి,తిమ్మ రాయుడు, ఈరన్న ,నాగభూషణ, సర్దార్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : చింతకుంట గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ వెంగమ నాయుడు 26వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ పి.వెంగమ నాయుడు 20సంవత్సరములు జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేశారని అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం చీమల వాగుపల్లి గ్రామంలో జన్మించారని, అత్యంత ధైర్యశాలని ఎదురుగా శత్రువు వస్తున్న పారిపోకుండా అతి ధైర్యంగా ముందుకెళ్లేవారని, బంజర భూములు. దేవాలయ భూములు మరెన్నో భూ పోరాటాలు చేశారని, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు స్వయంగా వచ్చి భూ సమారాధన ద్వారా పంపిణీ చేశారని, చీమల వాగుపల్లెలో పేద ప్రజల కోసం కో-ఆపరేటివ్ సొసైటీ స్థాపించారని సొసైటీ ద్వారానే చౌక డిపోను కూడా ప్రారంభిచారని, యాడికి కాలవ నీటి కోసం రైతులను, ప్రజలను సమీకరించి పోరాటం చేశారని, భూస్వా ములు పెత్తందారులు ఆయనపై కక్షగట్టి 1997 జూన్ 12న అనంతపురం జిల్లా పార్టీ ఆఫీస్ లో ఉన్న ఆయనను కుట్రపూరితంగా సమీపంలో ఉన్న రాజు రోడ్డుకు పిలిపించి పట్టే పగలు భూస్వామి వర్గాలు కిరాయి గుండాల అతి దారుణంగా హత్య చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు, రమేష్, పెద్దన్న, పెద్ద కొండయ్య, వీర, రామాం జనేయులు, ధన, కృష్ణయ్య, నాగరాజు, పెద్దక్క చిన్నమ్మ, రాధా, అంజలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

అణుచిత వ్యాఖ్యలకు శాంతీయుత నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-యాడికి : రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పైన వాలంటీర్ల ముసుగులో వైసీపీ పేటీఎం బ్యాచ్ అనుచిత వ్యాఖ్యలను తిప్పికొడుతూ మండల కన్వీనర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శాంతీయుతంగా ర్యాలీ చేస్తుండగా పోలీసులు అక్రమంగా అడ్డుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ మా అధ్యక్షుడికి మద్దతుగా చేస్తున్న ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏలూరు బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ వాలంటీర్ల విషయంలో మాట్లాడిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ వాలంటీర్లను రెచ్చగొట్టి బెదిరించి భయపెట్టి వైసీపీ నాయకులు ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారన్నారు. నిజంగా గమనిస్తే ఆ సభలో పవన్ కళ్యాణ్ వైసీపీ నాయకులను ఉద్దేశించి ఆరోపణలు చేశారు. తప్ప వాలంటీర్లను ఉద్దేశించి కాదని తెలిపారు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి కుటుంబంలోని ప్రతి ఒక్కరి డేటాను సేకరించి సచివాలయం లేదా వైసిపి నాయకులకు అందిస్తున్నారని, వైసీపీ నాయకులు ఈ డేటాతో అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారన్నది ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఆరోపణ అంతేగాని వాలంటీర్లు ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అనలేదు, వాలంటీర్లు వారి జీతం పెంచుతానని చెప్పి పెంచనందుకు జగన్ రెడ్డి దిష్టిబొమ్మలు జాబ్ క్యాలెండర్లు రిలీజ్ చేస్తామని చెప్పి తప్పించుకుంటున్నందుకు వైసీపీ నాయకుల దిష్టిబొమ్మలు తగలబెట్టాలని, ఇంకా చెప్పాలంటే మీ ఉద్యోగాలకు అసలు చట్టబద్రతే లేదు ఆ విషయంపై మీరు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి గాని మీకు జరుగుతున్న అన్యాయానికి మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలు తగలబెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ పైన విమర్శలు సరికాదని భవిష్యత్తులో మీ అందరికీ అండగా ఉండేది పవన్ కళ్యాణ్ మాత్రమే అన్నారు.ర్యాలీలో మండల ఉపాధ్యక్షులు జాకీర్, కార్యదర్శులు శివ, ధస్తగిరి వెంకటేష్,మధు ఆచారి, కార్యకర్తలు మళ్ళికార్జున,అరవింద్, ప్రవీన్, శంకర్,నాగరాజు,సాయిరాం,రాజేష్,జానీ,బాషఇతరజనసైనికులుపాల్గొన్నారు

పశువులకు ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం : పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా 510 పశువులకు ఉచిత వైద్య సేవలు అందించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు, దొడగట్ట గ్రామాలలో రైతు సదస్సును డాక్టర్ శ్రీనివాస గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు పశుగ్రాస పెంపకంపై అవగాహన నిర్వహించి సబ్సిడీపై 3,000 కేజీల దాన 50టన్నుల దానామృతం రైతులకు అందజేయడం జరిగింది. డాక్టర్ సుధాకర్ పుల్లయ్య రామమూర్తి చౌదరి పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం హేయమైన చర్య

విశాలాంధ్ర-తాడిపత్రి : వాలంటీర్లు నిన్నటి దినం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం హేయమైన చర్య, దీన్ని ఖండిస్తున్నామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి బుధవారం పత్రికా సమావేశంలో వెల్లడించారు.ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థలో లోపాలను పవన్ కళ్యాణ్ ఎత్తిచూపారు. వాలంటీర్ల ద్వారా వ్యక్తిగత సమాచారము బహిర్గతం అవుతుందని దీంతో ఆడపిల్లలకు భద్రత లేకుండా పోతుందని పవన్ కళ్యాణ్ మాట్లాడా రన్నారు. అంతేకాదు కేంద్ర ప్రభుత్వం నిఘా వర్గాలు వైసిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపు 30వేలు మంది మహిళలు కిడ్నాప్ తప్పిపోవడం జరిగిందని కేంద్ర నిదావర్గాలే వెల్లడించాయి. దీన్ని వైసిపి నాయకులు వక్రీకరించి వాలంటీర్లపై ఏదో ఆరోపణలు చేశారని పవన్ కళ్యాణ్ పై లేనిపోని నిందారాపణ చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని వైసిపి నాయకులు ప్రశ్నించారు. వాలంటీర్లు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో గాని ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న జనసేన పార్టీ అండ దండలు ఉండా ల్సిందేనని వైసిపి నాయ కులు తెలుసుకోవాలని చెప్పారు.

వ్యాపారస్తులపై దాడి చేసిన వ్యక్తిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయదుర్గం : ధర్మవరానికి చెందిన వ్యాపారస్తులపై దాడి చేసిన నిందితుడి పై చర్యలు తీసుకోవాలని గార్మెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టంకశాల హనుమంతు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ద్విచక్ర వాహనా ర్యాలీ ద్వారా తాహసిల్దార్ కార్యాలయం వరకు వచ్చారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ తాహసిల్దార్ మారుతి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యాపారస్తులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. దుకాణాలకు వర్తకులు ముందుగా అడ్వాన్స్ ఇవ్వకపోయినా సరుకులు ఇచ్చి తర్వాత కలెక్షన్ కు వెళ్లిన ధర్మవరానికి చెందిన వ్యాపారస్తులను విజయవాడ ఆలియా దుకాణం యజమాని వర్తకులను దుస్తులు విప్పించి దాడి చేసి తీవ్రంగా కొట్టడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం వ్యాపారస్తులు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఉందని అన్నారు. ముఖ్యంగా రాయదుర్గంలో జీన్స్ పరిశ్రమ ద్వారా ప్రతిరోజు లక్షల విలువ చేసే సరుకు ఇతర ప్రాంతాలకు సప్లై చేస్తున్నామని చెప్పారు. సప్లై చేశాక కలెక్షన్ కు వెళితే ఇలాంటి దాడులు పాల్పడితే మాకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని లేనిచో గార్మెంట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మూకుమ్మడిగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. గార్మెంట్‌ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టంకశాల హనుమంతు,కార్యదర్శి శ్రీనివాసులు, బి. మురళి, హైటెక్ వెంకటేశులు, సహకార దర్శి శివకుమార్, పురుషోత్తం కో క్యాషియర్, తదితర రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 13, జూలై 2023

రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర - ధర్మవరం : రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు లింగమయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అనంతపురం జిల్లా నాయకులు నాగప్ప శ్రీ సత్యసాయి జిల్లా నాయకులు బద్దలాపురం నరసింహులు, ధర్మవరం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ముసుగు మధు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ రజకులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, మానభంగాలు, గ్రామ బహిష్కరణలు వెంటనే ఆపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈనెల 21వ తేదీ రాయలసీమ అనంతపురం నడి ఒడ్డున జరిగే రజక రాష్ట్ర మహాసభకు పెద్ద ఎత్తున రజక సోదరీ సోదరీమణులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు వాల్పోస్టర్లను విడుదల చేశారు.ఈ మహాసభకు మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర రావు, మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, అఖిలభారత మత్స్య కార్మిక సమైక్య నాయకులు సత్యనారాయణ మూర్తి, చేతి వృత్తిదారుల సమైక్య- ఏపీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి- రామాంజనేయులు తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ, జి.రామకృష్ణ, మురళి, రామాంజనేయులు, మల్లేనిపల్లి హరికృష్ణ, నాగరాజు, మల్లీ, శ్రీనివాసులు, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం : నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే నా లక్ష్యము అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని 52 పనులను వారు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే స్వగృహం నుండి బైక్ ర్యాలీతో నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు. అనంతరం తొలుత గుడ్శెట్టి కొట్టాలలో భూమి పూజ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుమునకు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. మొత్తం 30చోట్ల 53 పనులను అనగా గూడ్స్ కొట్టాలా, శాంతినగర్, మున్సిపల్ ఆఫీస్ పక్కన, శారద నగర్, శివానగర్, తిక్క స్వామి నగర్, కేశవనగర్, గీతా నగర్, లింగిశెట్టి పాలెం, బడేసాబ్ వీధి, లోని కోట, నేసేపేట బ్రాహ్మణ వీధి, బోయ వీధి, మార్కెట్ వీధి, యాదవ వీధి, సిద్దయ్య గుట్ట, పార్థసారథి నగర్, ప్రియాంక నగర్, సుందరయ్య నగర్, దుర్గా నగర్, సత్యసాయి నగర్, రాజేంద్రనగర్ ,మారుతి నగర్, బాలాజీ నగర్, కొత్తపేట ఉషోదయ స్కూల్, తారకరామాపురం, రాంనగర్, తదితరచోట్ల సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కొరకు భూమి పూజ తో పాటు శిలాఫలకాన్ని ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్ల చేత కూడా ప్రారంభింపజేశారు. అన్నిచోట్ల కౌన్సిలర్లు గజమాలతో ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ నేడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని, ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి కూడా అనేక రకాలుగా నిధులు ఇచ్చి, అభివృద్ధికి పాటుపడడం నిజంగా సంతోషదాయకమని, ఇందుకు తాను సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజలు కూడా ఆనాటి అభివృద్ధి పనులు నేడు జరుగుతున్న అభివృద్ధి పనులను గమనిస్తున్నారని, దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మొత్తం 53 పనులకు 10 కోట్ల 42 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీ ఇతర పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ పనులన్నీ కూడా రెండు నెలల లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టులకు వారు తెలియజేశారు. ఈ పనులను ఆయా వార్డు కౌన్సిలర్లు అప్పుడప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ధర్మవరంలో 26 వేల ఇళ్లకు తాను పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తానని వారు హామీ ఇచ్చారు. సచివాలయ వ్యవస్థలో ప్రజలందరికీ న్యాయం జరుగుతోందని, ఆయా వార్డు ప్రజలు ఆయా కౌన్సిలర్లకు సమస్యలు తెలిపితే పరిష్కరించే దిశలో తాను పాటుపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, కాబోయే వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్లు చంద్రమోరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పేనుజురి నాగరాజు, గోరకాటి పురుషోత్తం రెడ్డి, కుండా చౌడయ్య, కేతా లోకేష్, నీలూరి వెంకటరాముడు, తీర్థాల స్వర్ణలత, తదితరులతోపాటు కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సత్యనారాయణ, డిఈ లు. వన్నూరప్ప, కృష్ణారావు, సుధారాణి, ఏఈలు ప్రతాప్, హరీష్, కళావతి, శిరీష, నాయకులు కేశవరెడ్డి, ఉడుముల రామచంద్ర, బాల్రెడ్డి, తీర్థాల రమణ, సుభాన్ భాష, కాంట్రాక్టర్లు కేశవరెడ్డి, రమేష్ బాబు, రామయ్య ,వలి, ఇనా యతుల్ల,తదితరులు పాల్గొన్నారు.

జంతువులను తరలిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పుట్టపర్తి : జంతువుల రవాణా,కబేళాలు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ 1960 ,1978,2001 చట్టాల నియమ నిబంధనలు ఉల్లంగించి జంతువులను వధించిన,రవాణా చేసిన చట్టరీత్యా నేరం అన్నారు. జంతువుల రవాణా సమయంలో ఆహారం, నీరు గాలి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాటిని ఉల్లంఘించి జంతువులను రవాణా చేస్తే కేసులు నమోదు చేయడమే గాక వాటీ ని స్వాధీనం చేసుకోనున్నట్లు ఎస్పీ తెలిపారు.అదేవిధంగా నిబంధనలు పాటించకుండా బహిరంగ ప్రదేశాలలో జంతువధ చేసేందుకు అనుమతులు లేవని, అలా చేయాలంటే లైసెన్స్ పొందిన కబేలాల్లో మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు.పై నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఎస్పి సూచించారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ మార్కెట్ యార్డ్ నందు ఏపీ

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్,గ్రామపంచాయతీ స్వచ్ఛ భారత్ కార్మికులు కు జీతాలు పెంపు ,పర్మనెంట్ కనీస సౌకర్యాలు సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సత్య సాయి జిల్లా కమిటీ పిలుపు ప్రభుత్వము ఈ విషయమై స్పందించకుంటే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని శివానగర్ లో నివాసముంటున్న వెంకటలక్ష్మి కు ఆడ పాప పుట్టిందని భర్త ఏడు సంవత్సరాల కిందట వదిలేసి వెళ్లిపోయాడు. ఈ సందర్భంగా ఆ కుటుంబం ఎన్నో కష్టాలకు గురికావడంతో, చౌడేశ్వరి సేవా సమితి సమాచారాన్ని తెలుసుకొని తక్షణ సహాయం కింద 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా వెంకటలక్ష్మికి కన్నులు కనపడక ఆపరేషన్ చేయించుకోవడంతో మందులు కూడా తామే ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి కూతురుని చదివించడానికి బెంగళూరు వాస్తవ్యులు కాసెట్టి వెంకటప్రసాద్ భార్య శశికళ బాధ్యతగా తాను తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దం పార్థసారథి, బీరే శ్రీరాములు పాల్గొన్నారు.

"జగనన్న సురక్ష" పేదలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-ధర్మవరం: జగనన్న సురక్ష పేదలకు శ్రీరామరక్ష అని మండల ప్రత్యేక అధికారి చాంద్బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని ఏలుకుంట్ల, నేలకోట పంచాయతీ లలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆ గ్రామాల సర్పంచులు ప్రవీణ గోపిరెడ్డి, రమీబాయి,ఎంపీటీసీ సభ్యులు మాధవి అధ్యక్షులుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి చాంద్బాషా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అందరూ కలిసి ఇంటింటికి తిరిగి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 11 రకాల సర్వీసులను గూర్చి వివరించి, అవగాహన చేసి, వారి ద్వారా అర్జీలను తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం మూడు గ్రామపంచాయతీలకి కలిపి 610 సర్వీసులను పూర్తి చేయడం జరిగిందని, తదనంతరం సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సౌజన్యకుమారి, మమతా దేవి, గ్రామ పెద్దలు ఓబి రెడ్డి,వెంకటేష్ నాయక్, కేశవ, గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి చంద్రిక,మురళితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ఇంత నిర్లక్ష్యమా

విశాలాంధ్ర-లేపాక్షి: ఇళ్ళ ముందు మురికి నీరు వంకల్ల పొంగిపొర్లుతున్న కనీసం అటువైపు చూడకుండా ప్రజా ఆరోగ్యం పై ఇంత నిర్లక్ష్యం చేసే విధంగా ప్రవర్తిస్తున్న సచివాలయ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బిజెపి మండల అధ్యక్షుడు బద్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల పరిధిలోని కోడిపల్లెలోని బీసీ కాలనీలో ఎన్ని రోజులైనా డ్రైనేజీలు చెత్తాచెదారము మురికి నీరు రోడ్లపైనే ఉండడంతో వెంటనే వాటిని శుభ్రపరచాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.కనీసం పంచాయతీ కార్యదర్శి సమయానికి కార్యాలయానికి రాకపోగా సచివాలయంలో ఉన్న అధికారులతోనైనా పనులు చేయిస్తే బాగుంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శి మూడు రోజుల్లో ఈ మురికి నీటిని శుభ్రపరచకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. నాగరాజు ప్రకాష్ గంగాధరప్ప జయరామప్ప కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చెయ్యడమే లక్ష్యం

విశాలాంధ్ర-కదిరి: ప్రజలకు మంచి చెయ్యడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని నిజాంవలి కాలనీ, బేరిపల్లి క్వార్టర్స్,నానా దర్గా వార్డు సచివాలయాలు,రూరల్ మండలం ముత్యాలచెరువు గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సేవలను ఉచితంగా అందచేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్,ఎంపిపి,జడ్పీటిసిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - ధర్మవరం : విజయవాడ వ్యాపారస్తులు అవినాష్ గుప్తా, నాగేశ్వరరావు చేతిలో దాడికి గురైన ధర్మవరం వస్త్ర వ్యాపారస్తులైన కోటం ఆనంద్, గిర్రాజు శశిధర్ లకు అండదండగా తాము ఉంటామని, భయపడాల్సిన పని లేదని దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ బడి గింజల విజయలక్ష్మి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగింజల చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని బాధితుల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న లేపాక్షి ఎంపోరియం లో వీరికి కౌంటర్లను ఏర్పాటు చేసి, చేనేతను నేసిన చీరలను విక్రయిస్తామని వారు హామీ ఇచ్చారు. ధర్మవరం వ్యాపారస్తులు నమ్మకం పై విజయవాడ వ్యాపారస్తులకు చీరలు ఇచ్చి, అప్పులు అడిగితే దాడి చేయడం ఇది పద్ధతి కాదని వారు ఈ ఘటన ను తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన సంఘటన అత్యంత హేయమైన చర్యగా వారు తెలిపారు. యావత్ చేతి వృత్తి ల కళాకారులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితులను కూడా అరెస్టు చేయడం జరిగిందని, పలు కేసులను కూడా నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచి,

రిమాండ్కు పంపడం జరిగిందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చూపిన చొరవకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ధర్మారం వ్యాపారస్తులు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని ఈ ప్రభుత్వం మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ సెంట్రల్ గవర్నర్ కమిటీ మెంబర్ గిర్రాజు నగేష్, పుట్లూరు రామకృష్ణ, తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర నాయకులు ఎం. చంద్రప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆంధ్ర రీజియన్ పుష్పుండ మహర్షి గురువు, గురు పీఠం చేనేత నాయకులు ఏపీ హెచ్ డి సి. అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ రామకృష్ణ, అనంతపూర్ లేపాక్షి ఎంపోరియం మేనేజర్ శ్రీనివాసులు, సిబ్బంది సురేష్, కాటమయ్య ,తోలుబొమ్మల హస్త కళాకారుల కళాకారులు రామదాసు, పలువురు చేనేతలు, హస్త కళాకారులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి కృషి చేస్తా

విశాలాంధ్ర - అగళి : నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ఒక

అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అగలి మండలం మధూడి గ్రామానికి చెందిన సర్వేయర్ హనుమంత రాయప్ప విన్నవిస్తున్నారు. తనకు ఒక అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని తన వంతుగా అభివృద్ధి బాటలో ఉండేలా కృషి చేస్తానన్నారు. తమ కుటుంబం ముందు నుండి తెలుగుదేశం పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తుందన్నారు. మా తాత తండ్రి కాలము నుండి కూడా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారని ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తనకు ఒక అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకు, జిల్లా అధ్యక్షులు పార్థసారథికి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పే స్వామికి తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థించడం జరిగిందన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో చురుకుగా పనిచేస్తున్నానని వృత్తిరీత్యా ఉద్యోగంలో ఉన్నా కూడా తనవంతుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తునానన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి గత ప్రభుత్వాలు అమరాపురం, గుడిబండ, రొళ్ళ, మడకశిర మండలాలకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని, ఇంతవరకు అగళి మండలానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, ఈసారి తమకు అవకాశం కల్పించాలని కోరినట్లు అయన తెలిపారు. నియోజకవర్గంలో తనకు అన్ని వర్గాల ప్రజలతో కలిసి మెలసి ఉంటున్నానని, కావున తనకు ఒకసారి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానికి విన్నవించారు.

అర్హులకు స్థలాల కేటాయించండి

విశాలాంధ్ర - సోమందేపల్లి : మండల కేంద్రంలోని నక్కలగుట్ట కాలనీలో (ఇందిరమ్మ కాలనీ) 2010వ సంవత్సరంలో లో ప్రభుత్వం సర్వేనెంబర్ 147, 148 ,149, 152, లలో 42.70 ఎకరాల భూమి సేకరించి సుమారు 1101 ప్లాట్లు ఏర్పాటు చేసి కేవలం 300 మందికి మాత్రమే స్థలాల కేటాయించారని, తర్వాతి కాలంలో 70 మంది వరకు కోర్టుకు వెళ్లి వారికి కేటాయించిన స్థలాల్లో ఇల్లు కట్టుకోవడానికి అనుమతి తీసుకున్నారని,అప్పుడు రెవిన్యూ వారి సమక్షంలో కేటాయించిన పట్టాలు, మిగిలిన స్థలాలను కొందరు వ్యక్తులు రెండు నెలలుగా రెవిన్యూ వారి అనుమతి కూడా తీసుకోకుండా స్థలాలను కబ్జా చేసి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తూ వారికి ఇష్టం వచ్చినట్లుగా ఒక్కొక్కరు రెండు మూడు పాయాలను ఒకే కుటుంబ వ్యక్తులు ఆక్రమించుకొని పేదలకు అన్యాయం చేస్తున్నారని, స్థలాల కేటాయింపుల్లో దళిత సర్పంచ్ అయినా మాకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా అనర్హులకు స్థలాలు కేటాయిస్తున్నారని సర్పంచ్ భర్త నర్సింహార్తి తెలియజేశారు. ఇదే విషయాన్ని రెవిన్యూ వారికి తెలియజేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని కావున గతంలో పట్టాల మంజూరు చేసిన వారికి మిగిలిన లేఅవుట్లో బుధవారం స్థలాలు చూపిస్తుండగా సిఐ కరుణాకర్, ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలోని

సిబ్బంది లబ్ధిదారులను లే అవుట్ నుంచి బయటికి పంపించగా లబ్ధిదారులతో కలిసి సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, నాగినేని చెరువు సర్పంచ్ అంజి నాయక్ వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, ఎల్లారెడ్డి, తదితర వైసిపి నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డు పైన బైఠాయించి లబ్ధిదారులకు స్థలాల కేటాయించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. లే అవుట్ లో ఎటువంటి పట్టాలు లేని అనర్హులు కడుతున్న కట్టడాలను నిలపాలని ఆందోళన చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక తహసిల్దార్ సురేష్ కుమార్ రెండు రోజుల్లో అనర్హులను లేఅవుట్ నుంచి కాలి చేపిస్తామని అర్హులైన వారందరికీ లేఅవుట్ సర్వే చేసి స్థలాలు కేటాయిస్తా మని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇచ్చిన మాట కట్టుబడి లేఅవుట్ నుంచి అనర్హులను ఖాళీ చేపించి అర్హులైన పేదలందరికీ స్థలాలు కేటాయించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని నాయకుల హెచ్చరించారు.

వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకం

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గానికి చెందిన పొగాకు రామచంద్ర ను రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ అభివృద్ధి మండల చైర్మన్ గా నియమితులు అవుతున్నట్లు బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఆయన వాల్మీకి బోయ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, అలాగే బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు ఎన్నో పోరాటాలు చేశారు. కోస్తాంధ్ర నుండి రాయలసీమ వరకు వాల్మీకి రథయాత్రను నిర్వహించారు. అలాగే అమరావతిలో కూడా వాల్మీకుల సంక్షేమం కోసం ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఎన్నో పోరాటాలు చేసినందున ఆయనకు ముఖ్యమంత్రి వద్ద ఎంతో గుర్తింపు వచ్చినందున యువకుడు ఉత్సాహవంతుడు పార్టీ అభివృద్ధికి కృషి చేయగలరని, రాయలసీమ జిల్లాలలో బోయ కులస్తులు ఎక్కువగా ఉన్నందున బోయ కులస్తులకు సమచితమైన పదవులు ఇచ్చి వారికి రాజకీయంగా ప్రోత్సహిస్తున్నట్లు మిత్రులు తెలిపారు. కార్పొరేషన్ పదవి రావడంతో స్నేహితులు బంధువులు రాజకీయ మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

తూనికలు కొలతలకు ముద్రలు తప్పనిసరి

విశాలాంధ్ర - అగళి : వ్యాపారస్తులు తూనికలు కొలతలకు తప్పనిసరిగా ముద్రలు వేయించుకోవాలని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శివశంకర్ తెలిపారు.స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం హిందూపురం మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో తూనికలు కొలతలకు ముద్రలు వేశారు.సంవత్సరానికి ఒకసారి తూనికలు కొలతలు పరిశీలించి వాటిని సరిచేసుకొని ముద్రలు వేయించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ తూనికలు కొలతాల్లో మోసాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

తనకల్లు : పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించి రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్ల

ద్వారా వైసిపి నాయకులు చేయించిన దుష్ప్రచారాన్ని ఆందోళన కార్యక్రమాలకు దీటుగా జనసేన నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ కాల్చిన ప్రదేశంలోనే పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం చేపట్టారు. జనసేన మండల కన్వీనర్ కె.వి రమణ, జెడ్పీటిసి అభ్యర్థి యోగి, బాలసముద్రం ఎంపీటీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రమేష్ నాయక్, పొట్టి కుమార్, బాలకృష్ణ, రెడ్డప్ప, కొట్టి అనిల్, శేఖర్ రెడ్డి, విజయ్, కిషోర్, శ్రావణ్ రాజు, హర్షద్, హరీష్ పాల్గొన్నారు.

గోరంట్ల: మంగళవారం అధికార పార్టీ వైఎస్ఆర్సిపి నాయకులు మండల వాలంటీర్లతో కలిసి పట్టణంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనాన్ని నిరసిస్తూ బుధవారం వారు దిష్టిబొమ్మను దహనం చేసిన చోటే అనగా పట్టణంలోని బస్టాండ్ సర్కిల్లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు పాలాభిషేకం చేశారు. జిల్లా కార్యదర్శి సురేష్.మండల అధ్యక్షుడు సంతోష్ జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ కార్యక్రమాల జిల్లా కమిటీ సభ్యుడు

పొగతోట వెంకటేష్. ఐటీ కో ఆర్డినేటర్ యోగనందరెడ్డి, మండల నాయకులు నాగేంద్ర. రాఘవ. తిరుపల్. నరేష్. శ్రీనివాసులు. నాగేష్. రాజేంద్ర.బాలు. వెంకటరమణ, శ్రీరాములు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలు దహనానికి నిరసనగా బుధవారం నియోజకవర్గ నాయకులు కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం ఎక్కడైతే దిష్టి బొమ్మ దహనం చేసారో అక్కడ పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలాభిషేకం చేసి ఆ ప్రాంతాన్ని శుద్ధి చేయడం జరిగింది. మండల కన్వీనర్ మహేష్, మండల ఉపాధ్యక్షులు మంజునాథ, నాయకులు బంగారం, రాజేష్,వీరమహిళలు శ్రీదేవి, శిరీష, పద్మావతి, యువ నాయకులు హరి నాయక్,మల్లేష్, శ్రీకాంత్, అభి, శ్రీనివాస్, నాయకులు ,సాదిక్ ,శివకుమార్ ,గిరి, గోవిందు, ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాస్టల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని హాస్టల్లో గల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య నియోజకవర్గ అధ్యక్షులు శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి పట్టణంలోని ఎస్సీ స్కూల్ హాస్టల్ విద్యార్థులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకుని, హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రించడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు హాస్టల్ విద్యార్థులకు అందేలా తమ పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు యాసీన్, మురళి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా ఇసాక్

విశాలాంధ్ర - కదిరి : కదిరి నియోజకవర్గ సీపీఐ నూతన

కార్యదర్శిగా ఎస్.కె.ఇసాక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా భారత్ కమ్యూనిస్ట్ పార్టీలో పని చేస్తున్నానని ఇక మీదట మండల, పట్టణ కమిటీలను కలుపుకొని పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్కు, సీపీఐ మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి రాజేష్, ఏఐటీయూసీ నాయకులు మధు నాయక్, రైతు సంఘం నాయకులు మధు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మనోహర్,వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు గుడాలగొంది రమణ,పాల రమణ, ముబారక్ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర - బత్తలపల్లి : మండలంలోని రైతు భరోసా కేంద్రాల

పనితీరును విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. బుధవారం విజిలెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ పి. శేషగిరి, విజిలెన్స్ అగ్రికల్చర్ అధికారి జే. వాసు ప్రకాష్, పోట్లమర్రి, తంబాపురం ఆర్బికేలను తనిఖీ చేశారు. రైతులకు సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలు మరియు రసాయన ఎరువులు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సేవలు గురించి రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి ఓబుల్ రెడ్డి, సిబ్బంది ముత్యాలు ఉన్నారు.

పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం

విశాలాంధ్ర-కొత్తచెరువు: జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వాలంటరీలపై అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసనగా కొత్త చెరువులోనే నాలుగు రోడ్ల కూడలిలో మండలములోనే వాలంటరీ లో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటరీలను కించపరిచే విధంగా ఆయన మాట్లాడారని, తాము నిత్యము ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామని, వేరే విధంగా మాట్లాడడం ఆయనకు తగదన్నారు. కరోనా అని కూడా లెక్క చేయకుండా గతంలో ప్రజలకు విధులు నిర్వహించామన్నారు. ఆయన తక్షణమే క్షమాపణలు చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వాలంటరీలు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి నారనాగే పల్లి

గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు కార్యక్రమం బుధవారం పెనుగొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ ఆధ్వర్యంలో కొనసాగడం విధితమే. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రతిగడపకు వెళ్లి జగనన్న నవరత్నాలు తదితర సంక్షేమ పథకాలు అందుతున్నాయా అర్హత ఉండి అందకపోతే ఎందుకు రాలేదని, అక్కడికక్కడే సచివాలయం సిబ్బందిని అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛంద రాష్ట్రడైరెక్టర్, బి. నారాయణ రెడ్డి, స్థానిక సర్పంచ్ నాగార్జున, మండల సచివాలయ కన్వీనర్ రవి శేఖర్ రెడ్డి, నాయకులు మారుతి రెడ్డి, కెయం శ్రీనివాసులు, రాజారెడ్డి, నగరు నారాయణరెడ్డి, కె.పి శ్రీనివాసులు, రామ్మోహన్ రెడ్డి, బి నర్సింలు, బి రాము, అమీర్, సినిమా నారాయణ, ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-నల్లచెరువు: మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి ఆదర్శ పాఠశాలను బుధవారం ఎంపిపి,ఎంఈఓ తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా, ఆహారం నాణ్యతను పరిశీలించారు. సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఎం ఈ ఓ చెన్నకేశవులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాణా ప్రతాప్,వైస్ ఎంపిపి నారాయణస్వామి,పిఈటి హరి పాల్గొన్నారు.